# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 110 | పేజీలు : 08 | ఆదివారం | 26-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## విలీనం చేసేందుకు అంగీకరించాం

- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం: మంత్రి పొన్నం ప్రభాకర్
- రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపామని వెల్లడి
- కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటనకు అంగీకరించినట్లు వెల్లడి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు




2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లకు తమ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు , అధికార ప్రతినిధులతో ఆయన





## 47 మంది మావోల లొంగుబాటు

2

- హైదరాబాద్‌లో 47 మంది మావోయిస్టుల సామూహిక లొంగుబాటు
- డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఆయుధాలు అప్పగించిన మావోలు
- 'ఆపరేషన్ కగార్' విజయంతోనే ఇది సాధ్యమైందని వెల్లడి
- లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ వాసులే
- ఆయుధాలు వీడి జనజీవనంలోకి రావాలని డీజీపీ పిలుపు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో మావోయిస్టు ఉద్యమానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఏకంగా 47 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఈ లొంగుబాటు జరిగింది. ఈ సందర్భంగా వారు 34 అత్యాధునిక ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారని అధికారులు తెలిపారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో 'ఆపరేషన్ కగార్' పేరుతో

## కవితవి పిట్టల దొరసాని మాటలు

- బీజేపీనే ఆమెకు రాజకీయ ల సమాధి కట్టింది :ఎంపీ ధర్మపురి అర్వింద్
- కొత్త పార్టీ పెట్టినా కవితకు ఒరిగేది ఏమీ లేదని అర్వింద్ వ్యాఖ్య
- బీజేపీ మద్దతు లేకుండానే తెలంగాణ వచ్చిందా అని ప్రశ్న
- బీఆర్ఎస్ పాలనలో సామాజిక తెలంగాణ రాలేదన్న అర్వింద్



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రారంభించిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో ఆమె పార్టీని ప్రకటించారు. కవిత పార్టీపై నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ఆమె చేసిన విమర్శలకు కౌంటర్

## భాగస్వామినైనందుకు సిగ్గుపడుతున్నా..



- కేసీఆర్ పాలనలో భాగస్వామినైనందుకు సిగ్గుపడుతున్నా.. తెలంగాణ ప్రజలు నన్ను క్షమించాలి: కవిత
- ఫామ్ హౌస్‌లో పెద్దసారు ఉండాలి, చిన్నసారు ముఖ్యమంత్రి కావాలని చురక
- మన యుద్ధం మూడు పార్టీలపై ఉంటుందన్న కవిత
- నాడు ఉప ఎన్నిక కోసమే దళితబంధు ప్రకటించారని ఆరోపణ

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కేసీఆర్ పాలనలో ఆశించిన ఫలితాలు రాలేదని, ఆనాడు పరిపాలించిన కుటుంబంలో తాను భాగస్వామినైనందుకు తెలంగాణ ప్రజలు తనను క్షమించాలని తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోరారు. సామాజిక తెలంగాణ కోసం అవతలివాడు మనవాడైనా యుద్ధం చేయడానికి పాంచజన్యం పూరిస్తామని తెలిపారు.....

## అందుకే పార్టీ నుంచి బయటకు వచ్చాం

- అందుకే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బయటకు వచ్చాం : రాఘవ్ చద్దా
- కేజ్రీవాల్ విధానాల కారణంగానే బయటకు వచ్చామన్న రాఘవ్ చద్దా
- ఆమ్ ఆద్మీ పార్టీ ప్రస్తుతం సరైన మార్గంలో వెళ్లడం లేదని వ్యాఖ్య
- పార్టీ కోసం కష్టపడిన వారు వీడాల్సి వస్తోందన్న రాఘవ్ చద్దా

2




## భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు..

### 13 మందికి స్థానచలనం

- హైదరాబాద్ కలెక్టర్‌గా ఉన్న హరిచందన బదిలీ
- ఢిల్లీ తెలంగాణ భవన్ స్పెషల్ ఆఫీసర్‌గా సంజయ్ కుమార్
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు మారిన దాన కిషోర్
- ఖమ్మం, నిర్మల్, సంగారెడ్డి కలెక్టర్లకు స్థానచలనం


2




## అమెరికాతో ప్రత్యక్ష చర్చలు లేవు..

### పాక్ ద్వారానే మా వైఖరి చెబుతాం : ఇరాన్

2



## బీజేపీ అధికారంలోకి వస్తుంది

- కవిత పార్టీ ప్రకటన... స్పందించిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు
- ఎన్ని పార్టీలు పుట్టుకువచ్చినా బీజేపీకి ఇబ్బంది లేదన్న రామచందర్ రావు
- తెలంగాణలో బీజేపీకి మంచి వాతావరణం ఉందని వ్యాఖ్య
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూతురు కవిత తన కొత్త పార్టీని ప్రకటించడంపై తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నా, కొత్త పార్టీలు పుట్టుకువచ్చినా బీజేపీకి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని అన్నారు.



## ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

2

- మే 9న తెలంగాణకు రానున్న ప్రధాని మోదీ
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ
- పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ

## నాకు మరో అవకాశం దక్కడం... నా అదృష్టం

### ముంబైలో సీఎం చంద్రబాబు

- ముంబైలో 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్-2025' అవార్డు అందుకున్న సీఎం చంద్రబాబు
- సైబరాబాద్ తర్వాత అమరావతి రూపంలో మరో నగరాన్ని నిర్మించే అవకాశం దక్కిందని వెల్లడి
- హైదరాబాద్‌ను మించిన నగరంగా, ఫ్యూచర్ సిటీగా అమరావతిని తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ
- మోదీ ఒక రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంస
- గ్రీన్ ఎనర్జీ, ఏఐ, జనాభా నిర్వహణ వంటి భవిష్యత్ ప్రణాళికలను వివరించిన చంద్రబాబు



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్‌ను నిర్మించి దేశానికి ఒక టెక్నాలజీ రాజధానిని అందించిన తనకు, రాష్ట్ర విభజన అనంతరం అమరావతి రూపంలో మరో నగరాన్ని నిర్మించే అద్భుతమైన అవకాశం దక్కిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నానని, అమరావతిని కేవలం ఒక రాజధానిగా కాకుండా, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే 'ఫ్యూచర్ సిటీ'గా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ముంబైలో ప్రతిష్ఠాత్మక 'ఎకనమిక్ టైమ్స్' సంస్థ నిర్వహించిన ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్-2025' అవార్డును ఆయన అందుకున్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, సంస్కరణలు, అభివృద్ధి, సంక్షేమంపై తన దార్శనికతను ఆవిష్కరించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, నారాయణఖేడ్ :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. కల్హేర్ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (సెర్ప్/ఐకెపి) మరియు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పి ఏ సి యస్ ) సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల వివరాలను ఆయన వెల్లడించారు.గ్రేడ్-ఏ రకం: క్వింటాలుకు రూ. 2,389/-. సాధారణ రకం: క్వింటాలుకు రూ. 2,369/-. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను అమ్ముకొని మద్దతు ధర పొందాలి. ధాన్యాన్ని నిబంధనల ప్రకారం ఎండబెట్టి, తాలు లేకుండా శుభ్రం చేసి కేంద్రాలకు తీసుకురావాలి. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లొడ్డి తుకారాం, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఐకెపి ఏపీఎంలు, సీసీలు, పీఏసీఎస్ చైర్మన్, సొసైటీ సిబ్బంది మరియు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం పరిరక్షణకు గ్రామస్థాయిలో ఉద్యమాలు వేగం

**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 25, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్పు జరుగుతుందనే ప్రచారం నేపథ్యంలో దేశవ్యాప్తంగా వ్యతిరేక స్వరాలు వినిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ పిలుపు మేరకు, రాష్ట్ర స్థాయిలో కౌశల్ సమీర్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర జాయింట్ కార్యదర్శి తుమ్మ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటనలు నిర్వహించారు. నర్సింహులపేట మండలంలోని పెద్ద నాగారం, కొములంచ, నర్సింహులపురం బంజారా, దాసు తండా, గోల్ తండా వంటి గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి తీర్మానాలు ఆమోదింపజేశారు. అదే సమయంలో ఉపాధి హామీ కూలీల నుండి సంతకాల సేకరణ చేపట్టి ఉద్యమానికి మద్దతు కూడగట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలు పేదల సంక్షేమానికి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. పథకానికి పేరు మార్పు చేయడం ద్వారా దాని అసలు లక్ష్యాలను దెబ్బతీయాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, నిధుల కోతలు కూలీల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల జీవనోపాధిని కాపాడుకోవడం కోసం ఈ ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు సంతోష్, ఉప సర్పంచ్ రమేష్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు. గ్రామ స్థాయిలోనే పోరాటాన్ని బలోపేతం చేసి, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయడం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.



# అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన విద్యార్థిని

**సహస్ర కు సర్టిఫికెట్ అందజేసి నారాయణ పాఠశాల యాజమాన్యం**
**అడ్వాన్స్ ట్రాప్ ర్యాంకులో మొదటి ర్యాంక్ సాధించడం గర్వకారణం**

**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 25 షాద్నగర్ :**
రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ నారాయణ పాఠశాలలో చదువుతున్న షాద్ నగర్ పట్టణానికి చెందిన దంగు (గడ్డం) సుప్రియ మరియు రమేష్ యాదవ్ కూతురు సహస్ర ఇటీవల జరిగిన అడ్వాన్స్ ట్రాప్ ర్యాంక్ అన్ని పరీక్ష లలో మొదటి ర్యాంక్ సాధించి గర్వ కారణంగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థిని సహస్ర మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిరంతర శ్రమతో విజయాన్ని అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థి విజయం ఇతరులకు స్ఫూర్తి గా నిలవాలి, కష్టపడితే ఎవరికైనా విజయం సాధ్యమే అంటూ విద్యార్థి సహస్ర మాట్లాడారు. అద్భుతమైన ప్రతిభ కనబర్చిన సందర్భంగా నారాయణ పాఠశాల యాజమాన్యం ఏజీఎమ్ మనోహర్, నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ రజని విద్యార్థిని సహస్ర కు వారి తల్లితండ్రుల సమక్షంలో సన్మానించి సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయం ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలనీ కష్టపడితే ఎవరికైనా విజయం సాధ్యమే అని అన్నారు. విద్యార్థిని సహస్ర ను అభినందిస్తూ భవిష్యత్తులో తల్లితండ్రుల ప్రోత్సహంతో ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సత్కార కార్యక్రమం నిర్వహించి విద్యార్థికి వారి తల్లితండ్రులకు శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని సహస్ర తల్లితండ్రులు నారాయణ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ కుమారుడు నందీశ్వర్ విద్యార్థుల తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇక వైద్యులకు అసిస్టెంట్‌గా చాట్‌జీపీటీ..
# కొత్త టూల్‌ను లాంచ్ చేసిన ఓపెన్‌ఏఐ..

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25 :**
ఇప్పటికే అనేక రంగాల్లో ఉన్న నిపుణులు, ఉద్యోగులు, ఇతర కార్మికుల కోసం అనేక ఏఐ ప్లాట్‌ఫామ్‌లు భిన్న రకాల టూల్స్‌ను అభివృద్ధి చేస్తూ అందుబాటులోకి తెస్తున్నాయి. దీంతో అందరి పని గతంలోకన్నా చాలా సులభతరం అవుతోంది. వేగంగా పనులు చక్కబెట్టుకుంటున్నారు. అయితే సేవలను అందించడంలో ఒక్కో ఏఐ ప్లాట్‌ఫామ్ భిన్న రకాలుగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే ఓపెన్‌ఏఐ వైద్య రంగంలో సంచనాలను సృష్టిస్తూ ఆ రంగంలో నూతన ఏఐ టూల్స్‌ను ప్రవేశపెడుతోంది. గతంలో చాట్ జీపీటీ డాక్టర్ పేరిట ఏఐ డాక్టర్ సేవను ఈ సంస్థ అందుబాటులోకి తేగా ఇప్పుడు వైద్యుల కోసం ప్రత్యేక చాట్ జీపీటీ వెర్షన్‌ను లాంచ్ చేసింది. వైద్య రంగంలో పనిచేస్తున్న డాక్టర్లు, ఫార్మసిస్టులు, నర్సులు, ఇతర మెడికల్ ప్రొఫెషనల్స్, పరిశోధకులు ఓపెన్‌ఏఐ లాంచ్ చేసిన ఈ ప్రత్యేక చాట్ జీపీటీ వెర్షన్ సేవలను ఉపయోగించుకోవచ్చు. ఇది వారికి ఒక అసిస్టెంట్‌గా సేవలను అందిస్తుంది.

**వైద్య రంగంలోని వారికి అసిస్టెంట్‌గా..**
ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ ప్రత్యేక హెల్త్ వెర్షన్ ద్వారా ఆయా రంగాల్లో పనిచేస్తున్న వారు డాక్యుమెంటేషన్, రీసెర్చ్, పేషెంట్ కేర్ వంటి పనులకు ఈ టూల్‌ను ఉపయోగించుకోవచ్చు. దీంతో వారి పని చాలా తేలికవుతుంది. ఓపెన్‌ఏఐ తన అధికారిక బ్లాగ్‌లో తెలిపిన ప్రకారం ఈ టూల్ ప్రస్తుతం అమెరికాలో ధ్రువీకరించబడిన వైద్యులు, నర్సులు, ఫిజిషియన్ అసిస్టెంట్లు, ఫార్మసిస్టులు, నర్స్ ప్రాక్టిషనర్లు, ఇతర టెక్నిషియన్లకు ఉచితంగానే అందుబాటులో ఉంది. ఈ ఏఐ టూల్ వారికి ఒక అసిస్టెంట్‌గా పనిచేస్తూ కీలక సూచనలు ఇస్తుంది. అనేక పనులను సులభంగా నిర్వర్తిస్తుంది. ఇందులో ఎవిడెన్స్ ఎవిడెన్స్ రివ్యూ, వ్యక్తిగత డయాగ్నోసిస్, ట్రీట్‌మెంట్ సూచనలు, డాక్యుమెంటేషన్ తయారీ, అలాగే పేషెంట్ ఎడ్యుకేషన్ మెటీరియల్ ను రూపొందించడం వంటి పనులు నిర్వహించుకోవచ్చు.




సాధారణ వినియోగాల్లో కేర్ పాత్‌వేలను సమీక్షించడం, సిటేషన్లతో కూడిన వైద్య ఆధారాలను సమగ్రంగా అందించడం, వివిధ డయాగ్నోసిస్ అవకాశాలను విశ్లేషించడం, ప్రైయర్ ఆథరైజేషన్ లెటర్లను తయారు చేయడం, పేషెంట్ చార్టులను సారాంశం చేయడం, పేషెంట్లకు సులభమైన భాషలో వివరణలు ఇవ్వడం వంటి పనులను చాట్‌జీపీటీ టూల్ నిర్వహిస్తుంది.

**వైద్యులదే తుది నిర్ణయం..**
అయితే ఈ టూల్ వైద్యుల స్థానాన్ని భర్తీ చేయడానికి కాదని ఓపెన్‌ఏఐ స్పష్టం చేసింది. ఈ టూల్ ను ఉపయోగిస్తున్నప్పటికీ తుది నిర్ణయాలు, బాధ్యతలు వైద్యులపైనే ఉంటాయని కంపెనీ తెలిపింది. అందువల్ల ఏఐ అందించే సమాచారాన్ని స్వతంత్రంగా ధ్రువీకరించడం అవసరమని సూచించింది. ఈ ఏఐ టూల్ సమాధానాలు మిలియన్ల నమ్మకమైన మెడికల్ సోర్సెస్ ఆధారంగా అందిస్తుందని కంపెనీ తెలిపింది. ప్రతి సమాధానంలో సంబంధిత అధ్యయనాల శీర్షికలు, జర్నల్స్, ప్రచురణ తేదీలతో కూడిన సిటేషన్లు ఉంటాయి, దీని ద్వారా త్వరగా ధ్రువీకరణ పొందవచ్చు. యూజర్ ఇచ్చే ప్రాంప్ట్‌కు అనుగుణంగా సరైన, తాజా సమాచార వనరులను సిస్టమ్ స్వయంచాలకంగా గుర్తిస్తుంది. డేటాబేస్‌లు లేదా ఫిల్టర్లు సెట్ చేయాల్సిన అవసరం లేకుండా, ఉత్తమమైన, తాజా ఆధారాలను సిస్టమ్ స్వయంగా ఎంపిక చేసి పారదర్శకంగా చూపిస్తుందని ఓపెన్‌ఏఐ పేర్కొంది. అలాగే యూజర్లు షేర్ చేసే డేటాను ఇతర ఏఐ మోడళ్లను ట్రైన్ చేయడానికి ఉపయోగించమని కూడా ఓపెన్‌ఏఐ స్పష్టం చేసింది. ఇక ఈ టూల్‌ను అతి త్వరలోనే ప్రపంచంలోని ఇతర దేశాలకు కూడా విస్తరించనున్నట్లు తెలియజేసింది.

# తెలంగాణ రాష్ట్ర సాధకుడుకి ఉద్యమకారుల కమిటీలో కీలక పదవి ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల నాయకులు మైలారం విశాల్**



**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 25 షాద్నగర్ :**
తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల విభాగంలో డాక్టర్ పిడమర్తి రవి కీలక పాత్ర వ్యవహరించారు. అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులానికి చెందిన డాక్టర్ పిడమర్తి రవి కి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం విశాల్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల్లో అయన క్రియాశీలకంగా పాల్గొన్నారని మరియు ఆయన టీఎస్‌జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా పని చేశారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం ఒకవైపు కేసీఆర్ గారైతే, మరోవైపు డాక్టర్ పిడమర్తి రవి పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులానికి చెందిన రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి ప్రత్యేక గుర్తింపు ఇచ్చి తన కష్టానికి ప్రతిఫలంగా ఉద్యమకారుల కమిటీలో ప్రత్యేక హోదా ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు. కావున ఈ ఉద్యమ నాయకునికి కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రిమండలికి కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కోరారు.

# ఎంపీవోకు న్యాయం చేయాలని కారోబార్ల సంఘం వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం సోమరం గ్రామ కారోబార్ మార్క బాలరాజును అదే గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త యాకుబ్ శనివారం అకారణంగా దాడి చేశాడని ఆరోపిస్తూ రాజపేట మండల కారోబార్ల సంఘం గ్రామపంచాయతీ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎంపీఓ ఆవుల కిషన్ కు వినతిపత్రం ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ గొలుసుల అనూష భర్త యాకూబ్ కారోబార్ బాలరాజును దుర్భాషలాడి, కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ సమ్మె విరమణతో ఆసిఫాబాద్‌లో సంబరాలు

**కార్మికులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**




హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమ్మె విరమణ నేపథ్యంలో కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సంబరాలు జరిగాయి. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శనివారం ఆసిఫాబాద్ బస్టాండ్‌లో కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో జరిగిన చర్చల ఫలితంగా సమస్య పరిష్కారమైంది. 11 శాతం పీఆర్సీ మంజూరు, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై కమిటీ ఏర్పాటు, గుర్తింపు సంఘాల ఎన్నికలకు అంగీకారం ఈ నిర్ణయాలు చారిత్రాత్మకమని సుగుణక్క తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్సులు యథావిధిగా నడపాలని కార్మికులను కోరారు. సమ్మె సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కు నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అనిల్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# కరెంట్ కష్టాలు తీర్చాల్సినోడే కాసుల వేటలో

**అక్రమ ఇసుక రవాణాలో ఆ విద్యుత్ ఉద్యోగి ఎవరు...?**
**బూర్గంపహాడ్ మండలం నుండి పాల్వంచ మండలం మీదుగా జీరో దందా**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** విద్యుత్ శాఖ ఉద్యోగి తన బాధ్యత అయిన కరెంట్ సప్లై పనులు గాలికి వదిలేసి, అక్రమ దందాల వెంట పరిగెడుతున్నాడు అంటూ విమర్శల వర్షం కురుస్తోంది, ప్రజలకు సేవ చేయకుండా సొంత లాభం చూసుకుంటు "విధులను గాలికొదిలి.. అక్రమ సంపాదన వెంట పరుగులు తీస్తున్న ఈ ప్రభుత్వ ఉద్యోగి ఎవరు....?బూర్గంపహడ్ మండల నివాసి అయి,మరో మండలంలో విద్యుత్ శాఖలో పని చేస్తూ "ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఇసుక మాఫియాగా మారిన మార్క్ హీరో ఎవరు..?అధికారాన్ని అడ్డుపెట్టుకొని తన అక్రమ ఇసుక లారీలను కాపాడుకుంటూ... బూర్గంపహాడ్ మండలం నుండి పాల్వంచ మండలం మీదుగా జీరో దందా.. జోరుగా నడుపుతున్న ఆ "పవర్" ఏంటి...?

# పర్వత రోహిణి అన్వితా రెడ్డి కి ఎంపీ చామల సన్మానం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణానికి చెందిన పర్వత రోహిణి అన్వితా రెడ్డి (మౌంటైనర్ ) ఇప్పటి వరకు ప్రపంచంలోకెల్లా ఎత్తయిన పర్వతాలు ఎవరెస్ట్ పర్వతంతో సహా మొత్తం 6 పర్వతాలు అధిరోహించి తెలంగాణ గవర్నర్ ద్వారా అవార్డు అందుకుని జూన్ 2వ తేది రోజు అమెరికా లోని మౌంట్ డేనాలి పర్వతం తన 7వ ఛాలెంజ్ పూర్తి చేయడం కొరకు వెళ్తున్న సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అతహర్ పాల్గొన్నారు.

# విధి నిర్వహణ మాత్రమే కాదు... మానవత్వంలోనూ ముందున్న పోలీసులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, జహీరాబాద్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు అంత్యక్రియలకు జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ శాఖ సిబ్బంది నారాయణఖేడ్ పట్టణంలో హాజరై మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధను పంచుకున్నారు. అంత్యక్రియల సందర్భంగా ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండే పోలీసులు మరోసారి తమ మానవత్వాన్ని చాటిచెప్పారు. స్థానికంగా నిర్వహించిన అంతిమయాత్రలో పోలీసు సిబ్బంది స్వయంగా పాడె మోసి చివరి యాత్రలో పాల్గొని మృతునికి గౌరవప్రదంగా తుదివీడ్కోలు పలికారు. ఈ సంఘటనతో అక్కడున్న ప్రజలు పోలీసుల సేవాభావాన్ని అభినందించగా, విధి నిర్వహణతో పాటు మానవీయ విలువలను కాపాడుతున్న పోలీసు సిబ్బందిపై ప్రశంసలు కురిపించారు.

# సిద్ధిరాములు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు గుర్రం సిద్ది రాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం రోజు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్. సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, సందిల భాస్కర్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, కట్కం పెద్ద వెంకటేష్, కొండం రాజు, రామిండ్ల నరేందర్, గుర్రం నర్సిములు, మర్ల నాగరాజు, నల్ల అశోక్, కటకం నాగభూషణం, బోగ రాజు, డొంకెన మహేందర్ గౌడ్, చింతల రాజు, విష్ణు, తుంగ పృద్వి, గొర్రెంకల సాయి ఉన్నారు.

# తెలంగాణ ఆర్టీసీ కార్మికుల పోరాట పటిమకు అభినందనలు

## ఆర్టీసీ భవిష్యత్తును కాపాడుకోవడం మనందరి బాధ్యత

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం పట్టుదలతో పోరాడిన తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తోంది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, కార్మికుల డిమాండ్లను జూన్ 2 నుండి అమలు చేస్తామని హామీ ఇవ్వడం, తద్వారా సమ్మె విరమణ జరగడం హర్షణీయమైన విషయం. మన బతుకు బండి, పేదల వాహనం తెలంగాణ ఆర్టీసీని కాపాడుకోవడం మన బాధ్యత. అది మనకు కేవలం రవాణా సంస్థ మాత్రమే కాదు, సామాన్యుడి జీవనాడి. దానిని కాపాడుకోవడంలో కార్మికుల పాత్ర అజరామరం. క్రమశిక్షణతో సమ్మెను నిర్వహించి, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇచ్చిన హామీపై నమ్మకంతో సమ్మె విరమించిన కార్మికులందరికీ ప్రత్యేక అభినందనలు. జూన్ 2 నుండి డిమాండ్ల అమలు ప్రక్రియ వేగవంతం కావాలని, ఆర్టీసీ సంస్థను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. తెలంగాణ ఆర్టీసీ భవిష్యత్తులో మరింత విజయవంతంగా దూసుకుపోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ లాభాల బాటలో పయనించాలని ఆకాంక్షిస్తున్నాము. ఆర్టీసీని కాపాడుకోవడం అంటే మన రాష్ట్ర ప్రగతిని కాపాడుకోవడమే. ఆర్టీసీ కార్మికుల పోరాటంలో అమరజీవి అయిన డ్రైవర్ శంకర్ గౌడ్ కు నివాళి: ఆర్టీసీ ఉద్యోగుల హక్కుల పోరాటంలో ప్రాణాలర్పించిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల ఫోరమ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తోంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ పుట్టెడు దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని, స్థైర్యాన్ని ప్రసాదించాలని మేము మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. వారి త్యాగం ఆర్టీసీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. తెలంగాణ ఆర్టీసీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాము.



**డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్ కన్వీనర్, ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్**

# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా ప్రతిక్ జైన్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఆమెను ఆర్ అండ్ బి శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ను సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీతో సంగారెడ్డి జిల్లాలో పరిపాలనలో మార్పులు చోటుచేసుకోనున్నాయి.

# విద్యా ప్రస్థానంలో మరో మైలురాయి... చోలుకోడు గ్రామ కార్యదర్శి డాక్టర్ బి. రమేష్‌కు సన్మానం

## చిలుకోడు గ్రామ సర్పంచ్ రాయల వెంకటేశ్వరావు




**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 25, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి. రమేష్ ఉన్నత విద్యా పట్టా సాధించిన సందర్భంగా శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరై ఆయన సాధనను కొనియాడారు. గ్రామ సర్పంచ్ రాయల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ , విద్యా ప్రస్థానం, పట్టుదల, గ్రామాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ శాలువాతో సత్కరించారు. ఒక సాధారణ స్థాయి నుండి ఉన్నత విద్య సాధించడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని సర్పంచ్ రాయల వెంకటేశ్వరావు, పేర్కొన్నారు. గ్రామానికి సేవ చేయడంలో ఆయన మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు రాజేశ్వరి, దడిగేల సుధాకర్, జోగి మహేష్, పొన్నం నవ్య, లచ్చయ్య మాట్లాడుతూ, డాక్టర్ రమేష్ కృషి గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. గ్రామ స్థాయి ఉద్యోగంలో ఉన్నప్పటికీ ఉన్నత విద్య సాధించడం ద్వారా ఆయన ప్రతిభను చాటుకున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో నాయకులు పోన్నం సైదులు, కాడెం రామూర్తి, కాడెం ప్రశాంత్, బాధవత్ బాబు పాల్గొని రమేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోయిన సేల్ ఫోన్ స్వాధీనం...

## బాదితునికి అందజేసిన సిఐ చంద్రమౌళి



**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 25, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామానికి చెందిన గోగుల రత్నం తన మొబైల్ ఫోన్‌ను ఇటీవల పోగొట్టుకోవడంతో వెంటనే డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఫోన్‌ను గుర్తించే చర్యలు చేపట్టారు. మొబైల్‌కు సంబంధించిన ప్రత్యేక సంఖ్య ఆధారంగా ట్రాకింగ్ చేయడం, సిగ్నల్ స్థానం గుర్తించడం వంటి ఆధునిక పద్ధతుల ద్వారా పోయిన ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డోర్నకల్ సీఐ చంద్రమౌళి శనివారం బాధితుడు గోగుల రత్నానికి ఫోన్‌ను అందజేశారు.ఫోన్‌ను తిరిగి పొందిన గోగుల రత్నం పోలీసుల తక్షణ స్పందనకు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసులు చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెగుండ్ల గ్రామ సర్పంచ్ గడ్డం రమ్యా సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ శిభిరం ప్రారంభం

## గిరిజన విద్యార్థులకు హ్యాండ్‌బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ శిక్షణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ఉమ్మడి అదిలాబాద్ జిల్లా గిరిజన విద్యార్థులకు వేసవి క్రీడల శిక్షణ శిభిరం శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో ప్రారంభమైంది. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవితో కలిసి కలెక్టర్ హరిత శిభిరాన్ని ప్రారంభించారు.హ్యాండ్‌బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్‌లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. శిభిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాటుదేలాలని కలెక్టర్ హరిత విద్యార్థులను ప్రోత్సహించారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. జిల్లా గిరిజన క్రీడల అధికారి మదారి శేఖు, జీసీడీఓ శకుంతల, ఎంసీఓ ఉద్ధవ్, పాఠశాల హెచ్ఎం సాయిబాభా, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీఓ 252 ప్రకారం జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

### తొలి విడతలో 94 కార్డులు మంజూరు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
అసిఫాబాద్ జిల్లాలో జీఓ 252 ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ హరిత తెలిపారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. 2026 సంవత్సరానికి తొలి విడతలో 94 నూతన అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేశారు. అక్రిడిటేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియని, దరఖాస్తు చేసుకున్నవారు. జీఓ 252లో పేర్కొన్న అవసరమైన ధృవపత్రాలు సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో డీపీఆర్వో సంపత్‌కుమార్, కమిటీ సభ్యులు అబ్దుల్ రహమాన్, రవి నాయక్, తుకారాం, సంతోష్, ప్రకాష్ గౌడ్, చందు, ఆబిద్ అహ్మద్, వినయ్‌కుమార్, బి.రాజు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీమన్నారాయణ భక్త బృందానికి ఆర్కే ఫౌండేషన్ సత్కారం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో ఎనలేని కృషి చేస్తున్న రాజపేట జై శ్రీమన్నారాయణ భక్త బృందం నకు ఆర్కే ఫౌండేషన్ వారు శనివారం ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందన సత్కారం జరిగింది. సేవా కార్యక్రమాలతో పాటు, విష్ణు సహస్రనామ పారాయణము లలిత సహస్రనామ పారాయణం, గోవింద నామాలు సామూహికంగా నిర్వహించడం, ప్రజల క్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంతో సేవలను గుర్తించిన రాజపేట వాస్తవ్యులైన గుర్రం వంశస్థులు ప్రత్యేకంగా ప్రశంసించారు. గుర్రం రామచంద్రయ్య కుమారులు ఆర్కే ఫౌండేషన్ ద్వారా జై శ్రీమన్నారాయణ భక్త బృందానికి షీల్డ్స్ శాలువాలతో సత్కారం చేసారు. ఈ కార్యక్రమంలో గుర్రం రామచంద్రయ్య కుమారులు గుర్రం లింగం, మనమలు మనుమరాళ్లు గుర్రం అశోక్ ఇందు, గుర్రం సుష్మ, రాము, కె.వినేష్, సంధ్యారాణి, లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ బృందం ఆర్కే ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఆదివాసీ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

### స్వయం ఉపాధి దిశగా అడుగు : ఎస్పీ నితికా పంత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, కొమురం భీం ఆసిఫాబాద్ :** జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా వసుధ ఫౌండేషన్ సహకారంతో జైనూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఆదివాసీ మహిళలకు ఉచిత కుట్టు యంత్రాల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ ప్రారంభించారు. సుమారు 40 మంది మహిళలు శిక్షణలో పాల్గొన్నారు. ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి సాధించి కుటుంబాన్ని పోషించుకోవడానికి ఇది మంచి అవకాశమని ఎస్పీ తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించాలని పిలుపునిచ్చారు. శిక్షణకు సహకరించిన వసుధ ఫౌండేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో జైనూర్ సీఐ రమేష్, ఎస్సైలు రవికుమార్, విక్రమ్, గ్రామ సర్పంచ్ కొడప ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ కర్మాగారం వద్ద ముగిసిన 24 గంటల నిరసన దీక్ష

### కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన నేతలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాచలం ఐటీసీ అడ్మిన్ వద్ద ఐఎన్టియుసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన 24 గంటల నిరసన దీక్ష శనివారం ఉదయం 8.30ని లకు విజయవంతంగా ముగిసింది. 14వ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, మెరుగైన వేతన ఒప్పందాన్ని సాధించడమే లక్ష్యంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు ఈ పోరాటాన్ని నిర్వహించారు. గత 24 గంటలుగా అడ్మిన్ బ్లాక్ ఎదుట బైఠాయించిన కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల సీనియర్ కార్మిక నాయకులు ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ఐఎన్టియుసి అధ్యక్షులు గోనే రామారావు మాట్లాడుతూ... ఈ నిరసన దీక్షలో గత 24 గంటలుగా మంచినీరు, ఆహారం తీసుకోకుండా కఠినమైన దీక్షతో ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కార్మిక నాయకుడు తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి సభ్యులు యారం పిచ్చి రెడ్డి దీక్ష నిర్వహించారని. ఈ సందర్భంగా కార్మిక పక్షం నుండి వారికి ప్రత్యేకమైన ధ ఁ ౕ న ృ ఎ ా ద ా ల ు తెలియజేసుకుంటున్నామన్నారుకార్మికుల చెమటతో లాభాలు గడిస్తున్న యాజమాన్యం, మన న్యాయమైన వేతన ఒప్పందం విషయంలో కాలయాపన చేయడం తగదన్నారు ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి మెరుగైన వేతన పెంపును ప్రకటించని పక్షంలో, రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. అలాగే మాతోపాటు 24 గంటలు దీక్షలో ఉండి మాకు బలాన్ని చేకూర్చిన కార్మిక సోదరులు అందరికీ కూడా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

# ఉపాధి కూలీలకు రోజుకు రు,800 కూలి ఇవ్వాలి...ఈకేవైసీ ఎత్తివేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బొందుగుల గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రదేశాలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు రోజుకు కనీసం రు,800 కూలి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనుల్లో పనిచేస్తున్న కూలీలకు రోజువారీ కూలి ఎంత అనేది కూడా తెలియని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో కూలి వివరాలను స్పష్టంగా తెలియజేసే పే స్లిప్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. కూలీలకు వారం వారంగా కూలి చెల్లింపులు చేయాలని, ప్రస్తుతం చాలా మందికి రు,150 నుంచి రు,200 మాత్రమే అందుతున్నదని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన రు,307 కనీస వేతనం తప్పనిసరిగా అమలు చేయాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-కేవైసీ విధానం కారణంగా అనేక మంది కూలీలు ఉపాధి హామీ పనులకు దూరమవుతున్నారని విమర్శించారు. వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని, ప్రమాద భీమా సౌకర్యాన్ని కూడా అమలు చేయాలని కోరారు. గ్రామం నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పని ప్రదేశాలకు కూలీలు నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోందని, అందుకే గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా రవాణా సౌకర్యం కల్పించాలని సర్పంచ్, సెక్రటరీలను కోరారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలను 200 రోజులకు పెంచి, ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలని అన్నారు.భూమిలేని పేదలకు రు,12,000 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కట్ట రవి, గొల్లూరి ప్రభాకర్, శోభ, సుజాత, కవిత, సరిత, ఫీల్డ్ అసిస్టెంట్ పులి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులుగా నర్మెట సుజాత, గోసకొండ ప్రమీల, బోయిన అరుణ, మొక్క లక్ష్మి, వజ్రమ్మ, భీమని సునీత, కట్ట రవి, గోపగాని బాలస్వామి, గోపగాని బాలయ్య, భీమని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ అంత్యక్రియల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ

### వెంకటరాములు కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు అంత్యక్రియలకు నారాయణఖేడ్ పట్టణంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరై, వెంకటరాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వెంకటరాములకు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలు (బెనిఫిట్స్) సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు తేది 23.04.2026న నారాయణఖేడ్ నుండి జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌కు బైక్‌పై వెళ్తుండగా, ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో న్యాల్కల్ మండలం, చాల్కి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం కొండాపూర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్, నారాయణఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లాలో నూతన అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రారంభోత్సవం

### ప్రారంభించిన తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తులు సురేపల్లి నంద



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
శనివారం నాడు సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతన అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గౌరవ న్యాయమూర్తి మరియు సంగారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి సురేపల్లి నంద ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి, అనిల్ కుమార్ జుకంటి హాజరయ్యారు.ఈ కార్యక్రమం సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భావాని చంద్ర ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.సంజీవ రెడ్డి మరియు ఇతర సభ్యుల సమక్షంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భావాని చంద్ర మాట్లాడుతూ, ఈ కోర్టులో పటాన్ చెర్వు మరియు బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన కేసుల విచారణ జరుగుతుందని తెలిపారు. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి అమిషి జగియన్ ఈ కోర్టుకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయ శాఖ అధికారులు మరియు సంబంధిత అధికారులు హాజరయ్యారు.



# బీజేపీ ఆపరేషన్ తెలంగాణ, రంగంలోకి ప్రధాని మోదీ..!!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, మెయిన్ డెస్క్:** తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీల కేంద్రంగా త్రిముఖ పోటీ సాగుతున్న వేళ మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. కేసీఆర్ కుమార్తె కవిత తన కొత్త పార్టీని ప్రకటించారు. కాగా.. అయిదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తి చేసుకుంటున్న బీజేపీ నెక్స్ట్ టార్గెట్ గా దక్షిణాది పైన గురి పెట్టింది. అందులో భాగంగా కర్ణాటక, తమిళనాడు లక్ష్యంగా కీలక అడుగులు వేస్తోంది. తెలంగాణ కేంద్రంగా ప్రధాని మోదీ కొత్త నిర్ణయాలకు సిద్దం అవుతున్నారు.బీజేపీ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మే 4న వెల్లడి కానున్నాయి. దక్షిణాది రాష్ట్రాల పైన బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. అందులో భాగంగా ఆపరేషన్ తెలంగాణ ప్రారంభిస్తోంది. ఇప్పటికే రాష్ట్రానికి చెందిన బీజేపీ నేతలతో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలని అధినాయకత్వం దిశానిర్దేశం చేసింది. ఈ మేరకు కొత్త అడుగుల దిశగా నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేస్తోంది. ఇక..ముందుగా రాష్ట్రం కోసం కేంద్రం అందిస్తున్న సహాయసహకారాల గురించి ప్రజలకు వివరిస్తూనే.. కొత్తగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతోంది. అందులో భాగంగా ప్రధాని మోదీతో సహా కేంద్ర మంత్రులు తరచూ తెలంగాణలో పర్యటనకు వీలుగా కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ముందుగా ప్రధాని మోదీ వచ్చే నెల మొదటివారంలో రాష్ట్ర పర్యటనకు రానున్నారు.

**తెలంగాణ పై స్పెషల్ ఫోకస్:**

ప్రధాని పర్యటన దాదాపు ఖరారైందని, ఏ రోజు వస్తారన్నది స్పష్టత రావాల్సి ఉందని బీజేపీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మోదీ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఇందులో భాగంగా కొన్ని జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం జింఖానా గ్రౌండ్సులో నిర్వహించే బహిరంగసభలో ప్రధాని పాల్గొంటారు. తాజాగా పార్టీ నేతలు గ్రేటర్ పరిధిలోని మూడు కార్పొరేషన్ల ఎన్నికలతో పాటు ప్రధాని పర్యటన ఏర్పాట్లపైనా చర్చించారు. ఈ పర్యటన వేళ పార్టీ నేతలతోనూ మోదీ ప్రత్యేకంగా సమావేశం అవుతారని తెలుస్తోంది. 2028 ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ ఆపరేషన్ తెలంగాణ కొనసాగించాలని డిసైడ్ అయింది.

# అక్కడ ప్రతి నలుగురిలో ఒకరికి హెచ్ఐవీ.. స్కూల్ బాలికలను వదల్లేదు!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, సెంట్రల్ బ్యూరో:** ఓ వైపు వైద్య రంగంలో ప్రపంచం వేగంగా దూసుకు వెళుంటే మరో వైపు చిన్న దేశాలు, నిరుపేద దేశాలు వ్యాధుల కూపంలోకి అంతే వేగంగా కుశించుకుపోతున్నాయి. దక్షిణ ఆఫ్రికాలోని అతి చిన్న దేశం ఎస్వతిని (పాత పేరు స్వాజిలాండ్)లో విజృంభిస్తున్న హెచ్ఐవీ ఇందుకు తాజా నిదర్శనం. ప్రపంచంలోనే అత్యంత అందమైన ప్రకృతి దృశ్యాలు, విలక్షణమైన సంప్రదాయాలకు పెట్టింది పేరుగా నిలిచే ఈ దేశంలో ఇప్పుడు హెచ్ఐవీ పెద్ద ఎత్తున వ్యాప్తిచ చెందడం అందరినీ ఆందోళన కలిగిస్తోంది. ఈ దేశం మొత్తం జనాభా 12 లక్షలు అయితే వీరిలో దాదాపు 3 లక్షల మంది హెచ్ఐవీ బారిన పడ్డవారే ఉన్నారు. అంటే ప్రతి నలుగురిలో ఒకరు ఈ మహమ్మారి బారితో బాధపడుతున్నవారే.

**కొంప ముంచుతున్న రీడ్ డ్యాన్స్:**



ఇక్కడ ఏటా దాదాపు 7 వేల మంది ఈ వ్యాధి బారిన పడుతుండగా 15-49 ఏళ్ల మధ్య హెచ్ఐవీ బారిన పడుతున్న దేశాల్లో ఎస్వతిని వరల్డ్ లోనే టాప్?లో ఉంది. అయితే ఈ దుస్థితికి అనేక కారణాలు ఉన్నప్పటికీ పేదరికం ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఈ దేశ జనాభాలో దాదాపు 60 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న వారే. దీంతో వీరంతో పొరుగున ఉన్న దక్షిణాఫ్రికా గనుల్లో కూలీ పనుల నిమిత్తం వెళ్తుంటారు. అక్కడ గనుల యజమానులు ఈ దేశ మహిళలతో శృంగార వాంఛలు తీర్చుకుంటారు. అలాగే ఎస్వతిని సంప్రదాయ నృత్యం రీడ్ డ్యాన్స్ చాలా ప్రత్యేకమైనది. ఈ నృత్యాన్ని వీక్షించేందుకు ప్రపంచ దేశాల నుంచి పర్యాటకు వస్తుంటారు. ఆ సమయంలో నిరుపేద మహిళలు డబ్బు కోసం ఆ పర్యాటకులతో శృంగారంలో పాల్గొంటుంటారు. ఈ క్రమంలో సరైన సురక్షి పద్ధతులు పాటించకపోవడంతో ఈ వ్యాధి విస్తృతంగా వ్యాపిస్తున్న ట్లు వైద్యరంగ నిపుణులు చెబుతున్నారు.

**స్కూల్ వయస్సులోనే లైంగిక సంబంధాలు:**

పెద్దల పరిస్థితి ఇలా ఉంటే పాఠశాలకు వెళ్లే పిల్లలను లైంగిక సంబంధాల వైపు ప్రోత్సహించడం మరో కారణం అని చెబుతున్నారు. దాదాపు 18 శాతం మంది తమ స్కూల్ వయసులోనే తొలిసారి శృంగారంలో పాల్గొన్నామని చెబుతుండగా ఇక్కడ బహుభార్యత్వం సర్వసాధారణం. ఈ దేశ రాజే రీడ్ నృత్యం సందర్భంగా ఏటా ఓ యువతిని ఎంపిక చేసుకుని పెళ్లి చేసుకోవడం ఇక్కడ మరో ఆనవాయితీ. ఇలా 1986లో తొలిసారి వెలుగు చూసిన హెచ్ఐవీ కేసు విచ్చలవిడిగా పెరిగిపోయింది. పేదరికం, మందుల కొరతతో ఈ వ్యాధి వ్యాప్తి తీవ్రతరం అవుతున్నా.. ఇటీవల హెచ్ఐవీ నిర్మూలన కోసం పనిచేస్తున్న గ్లోబల్ ఫండ్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు ఇటీవల మరణాలు తగ్గేలా చేసిందని స్థానిక అధికారులు చెబుతున్నారు.

# పాకిస్థాన్ ఖేల్ ఖతం! ప్రపంచ ఆకలి దేశాల జాబితాలోకి దేశం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25 :**

పాకిస్థాన్‌ను చూస్తుంటే 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' అన్న చందంగా తయారైంది ఆ దేశ పరిస్థితి. ఒకవైపు కుప్పకూలుతున్న ఆర్థిక వ్యవస్థ, మరోవైపు ప్రకృతి ప్రకోపం.. వెరసి ఆ దేశాన్ని 'ఆకలి' కోరల్లోకి నెట్టేస్తున్నాయి. లక్షలాది మందికి కనీసం ఒక పూట తిండి దొరకడం కూడా గగనమైపోతోంది. తాజాగా విడుదలైన '2026 గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్' నివేదిక వెల్లడించిన వాస్తవాలు వింటే ఎవరికైనా హృదయం ద్రవించక మానదు.యుద్ధం, అంతర్యుద్ధాలతో అల్లాడుతున్న ఆఫ్ఘనిస్తాన్, సుడాన్, యెమెన్ వంటి దేశాల సరసన పాకిస్థాన్ చేరిపోయింది. ప్రపంచంలో అత్యంత తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొంటున్న మొదటి పది దేశాల్లో ఒకటిగా పాకిస్థాన్ నిలవడం ఆ దేశ పతనానికి అద్దం పడుతోంది. కేవలం గణాంకాల పరంగా చూస్తేనే పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో అర్థమవుతుంది. సుమారు 1.1 కోట్ల మంది ప్రజలు నేడు ఆకలితో అలమటిస్తున్నారు.

**కరువుకు అడుగు దూరంలో లక్షలాది మంది..**

పాకిస్థాన్‌లోని సుమారు 93 లక్షల మంది 'సంక్షోభం' అనే ప్రమాదకర స్థితిలో ఉండగా, మరో 17 లక్షల మంది పరిస్థితి 'అత్యవసర' వర్గంలో ఉంది. అంటే వీరు కరువుకు కేవలం ఒక్క అడుగు దూరంలో మాత్రమే ఉన్నారని అర్థం. ముఖ్యంగా బలూచిస్తాన్, సింధ్, ఖైబర్ పఖ్తుంఖ్వా వంటి ప్రావిన్సుల్లో పసిపిల్లలు పోషకాహార లోపంతో కంటికి రెప్పలా మారుతున్నారు. సరైన వైద్యం అందక, తాగడానికి సురక్షితమైన నీరు లేక, తినడానికి తిండి దొరకక లక్షలాది మంది జీవితాలు అంధకారంలో మగ్గిపోతున్నాయి.



**ప్రకృతి ప్రకోపం.. ఆర్థిక సంక్షోభం..**

పాకిస్థాన్‌ను ఈ దుస్థితికి చేర్చడంలో ప్రకృతి కూడా తన వంతు పాత్ర పోషించింది. గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలు, భీకర వరదలు సుమారు 60 లక్షల మంది జీవితాలను ఛిన్నాభిన్నం చేశాయి. లక్షలాది ఎకరాల్లో పంటలు కొట్టుకుపోయాయి, మౌలిక సదుపాయాలు నాశనమయ్యాయి. అప్పుల ఊబిలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ వరదలు కోలుకోలేని దెబ్బ కొట్టాయి. ఆకాశాన్ని తాకుతున్న ధరలు (ద్రవ్యోల్బణం) సామాన్యుడి కంచంలో కూడును దూరం చేశాయి.

**అదనపు భారం.. అసంపూర్ణ డేటా..**

సొంత దేశ ప్రజలకే అన్నం పెట్టలేని స్థితిలో ఉన్న పాకిస్థాన్, లక్షలాది మంది ఆఫ్ఘన్ శరణార్థులకు ఆతిథ్యం ఇవ్వడం ఆ దేశ వనరులపై పెను భారాన్ని మోపుతోంది. మరో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. దేశంలో అసలు ఎంతమంది ఆకలితో ఉన్నారో చెప్పడానికి ప్రభుత్వ వద్ద సరైన, నవీనమైన సమాచారం కూడా లేదు. ఇప్పుడు కేవలం 68 జిల్లాల డేటా ఆధారంగానే ఇంతటి ఘోరమైన వాస్తవాలు బయటపడ్డాయి. ఒకవేళ దేశం మొత్తాన్ని విశ్లేషిస్తే ఆకలి కేకలు ఇంకెంత భయంకరంగా ఉంటాయోనని మానవతావాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# డైవర్షన్ రోడ్డు వెంటనే పునరుద్ధరించాలి

### పొట్టిమర్రి వాగును పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పొట్టిమర్రి వాగులో బ్రిడ్జి నిర్మాణం భాగంలో కాళేశ్వరం నీళ్ల వరద తాకిడికి తెగిపోయిన డైవర్షన్ రోడ్డును వెంటనే పునరుద్ధరించాలని బీజేపీ మండల అధ్యక్షులు మేకల రమేష్ కోరారు. శనివారం రాజపేట మండలంలోని పొట్టిమర్రి వాగు వరద తాకిడికి తెగిపోయిన డైవర్షన్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైవర్షన్ రోడ్డు తెగిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. నెల రోజుల నుంచి కాలేశ్వరం నీళ్లు ప్రవహిస్తున్న మండలంలో ఒక్క చెరువు నింపిన దాఖలాలు లేవన్నారు. వెంటనే డైవర్షన్ రోడ్డును పునరుద్ధరించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు పొట్టిమర్రి చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర, దాచేపల్లి శ్రీనివాస్, మెండు భగవాన్ రెడ్డి, మార్క శివ, గుజ్జ రాంచెంద్రం, నీల రాజు, బూరెళ్ల శ్రీనివాస్, బీమనపల్లి రమేశ్, పెంట రామకృష్ణ, మెండు మనికుమార్ రెడ్డి, గుళ్లపల్లి వెంకటేష్, కాంకోజు భాస్కర్, జంగిటి మహేష్, పిల్లిట్ల సింహాద్రి మరియు మహిళా నేతలు లక్కాకుల మాధవి, భీమనపల్లి రమాదేవి, భూరెలా శ్రీవాణి పాల్గొన్నారు.




# శివ రామ సాయి యూత్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు వాలీబాల్ నెట్ క్రీడా దుస్తులు పంపిణీ

### యువత గ్రామానికి ఆదర్శం కావాలి యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**

కొమురం భీం అసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలో డబ్బా గ్రామంలో ఎక్స్ రోడ్ వద్ద శివరామసాయి యూత్ వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు యువకులకు యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ వాలిబాల్ నెట్ తోపాటు క్రీడా దుస్తులు టీచాట్లు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ క్రీడలు మానసీక ఉల్లాసాన్ని పెంపోందించడంతో పాటు వ్యక్తుల మధ్య పోటీతత్వం పెంతుచాయని క్రీడల వల్ల యువత శారీరకంగా మానసీకంగా ధృడంగా తయారవుతారని తెలిపారు.యువతను నియోజకవర్గానికి ఆదర్శంగా తీర్చిదిద్దే విధంగా గత 14 సంవత్సరాల నుండి శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడపోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులకు క్రీడ సామాగ్రిని అందిస్తూ ప్రోత్సహిస్తున్నమని యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం మండల అధ్యక్షుడు నీకోడే సందీప్ యూత్ సంయుక్త కార్యదర్శి సాయి కిరణ్ నాయకులు ధోని శంకర్, జుమిడి ప్రకాష్, రవి, శివ రామ సాయి యూత్ సభ్యులు లెండుగూరె శ్రీనివాస్, అశోక్, సాగర్, క్రిడాకారులు యువకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

### ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

### వాసవి మాత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు శనివారం వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష పుష్పార్చన అనంతరం శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త యాదగిరిగుట్ట కాచారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి శుభాకాంక్షలు తెలిపారు సిద్దిపేట ఆర్యవైశ్య భవన్ లో అత్యంత వైభవంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని నిర్వాహకులను అభినందించారు. వాసవి మాత చూపిన అహింస మార్గం, ధర్మరక్షణ త్యాగనిరతి ప్రతి ఒక్కరికి ఆదర్శమని సమాజ సేవలో వైశ్యులు ముందు ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య భవన్ కార్యవర్గం, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

# సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆర్టీసీ బస్సును నడిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్టీసీ డిపోలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆర్టీసీ కార్మికులతో కలిసి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్సును స్వయంగా నడుపుతూ ఆర్టీసీ కార్మికులకు అండగా నిలిచారు. ఆ తర్వాత ఆర్టీసీ కార్మికులకు మజ్జికాను పంపిణీ చేసి ప్రయాణ ప్రాంగణంలో ఉన్న ప్రయాణికులతో మాట్లాడి ఇప్పటితో బస్సులు ప్రారంభమవుతున్నాయని ఉచితంగా మీ గమ్యాలకు చేరుకునే అవకాశం ఉంటుందని ప్రయాణికులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులుగా సాగుతున్న ఆర్టీసీ సమ్మె డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జరిపిన చర్చలు సఫలం కావడం చాలా సంతోషమన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో 50 రోజులపాటు ఆర్టీసీ కార్మికుల సమ్మె చేసిన పట్టించుకోకుండా ఆర్టీసీని పూర్తిస్థాయిలో నష్టంలోకి తీసుకువెళ్లారని. అదే ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మూడు రోజుల్లో చర్చలు జరిపి సఫలం చేయడం చాలా సంతోషం అన్నారు. ఈ చర్చల సఫలం వల్ల కార్మికులు సమ్మె విరమచడం వల్ల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు ఆర్టీసీ కార్మికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 11%శాతం ఫిట్ మెంట్ ఆమోదం వల్ల కార్మికుల దీర్ఘకాల డిమాండ్ నేరవేర్చినట్లే అని తెలిపారు. ప్రజల ఇబ్బందులు తగ్గించేందుకు బస్సులు చర్చల సఫలం అనంతరం రోడ్డెక్కడం అభినందనీయమన్నారు. కార్మికుల 31 డిమాండ్ల పరిష్కారం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. సమ్మెలో మరణించిన శంకర్ గౌడ్ కు నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రకటించిన ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగం ఇవ్వాలన్న మానవత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు నిదర్శం అన్నారు. రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఉద్యోగ భద్రత వేతనాల వంటి అంశాలను ప్రభుత్వం దృష్టి సారిస్తుందని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలకుండా అందరూ



కలిసి పనిచేయాలన్నారు.



# ఓటర్ మారాలి, వ్యవస్థని మార్చాలి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి::**
కొమరంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలం ఆర్టీఐ సమాచార,రాష్ట్ర సభ్యులు రాంటెంకి క్రిష్ణ,ఓటర్ మారాలి, వ్యవస్థమారాలి గురించి వివరించారు. వారు మాట్లాడుతూ

"ఈ దేశం బాగుపడదు" అని ప్రతి టీ కొట్టు దగ్గర, ప్రతి బస్‌స్టాండ్‌లో మాట్లాడుతాం. "నాయకులు అందరూ దొంగలే" అని తిట్టుకుంటాం. "వ్యవస్థ మొత్తం కుళ్ళిపోయింది" అని బాధపడతాం.

కానీ ఒక్క ప్రశ్న: లిఈ వ్యవస్థని ఇంత కుళ్ళిపోయేలా చేసింది ఎవరు?లి

సమాధానం చేదుగా ఉంటుంది: **మనమే. మన ఓటే.**

**1. వ్యవస్థ అంటే ఏంటి? అది ఆకాశం నుండి ఊడిపడలేదు**

వ్యవస్థ అంటే పోలీస్ స్టేషన్,తహసీల్దార్ ఆఫీస్, మున్సిపాలిటీ కాదు. లివ్యవస్థ అంటే నువ్వు, నేను.లి నువ్వు వేసే ఓటు. నువ్వు తీసుకునే లంచం. నువ్వు మౌనంగా భరించే అన్యాయం. ఇవన్నీ కలిస్తేనే "వ్యవస్థ" అవుతుంది.

బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి ఇచ్చింది పుస్తకంలో పెట్టుకోడానికి కాదు.

**బతకడానికి.లి కానీ ఆ రాజ్యాంగాన్ని బతికించాల్సిన బాధ్యత ఎవరిది? ఏమ్మెల్యే దా? ఎంపీ దా? కాదు. లిఓటర్ ది. నీది, నాది.**

2. మనం ఎలా ఓటు వేస్తున్నాం? 5 రకాలు

ఏ ) కులం ఓటు: "మా కులం వాడు, మనోడికే వేయాలి" – వాడు దొంగ అయినా పర్వాలేదు.

బి ) మతం ఓటు: "మా దేవుడి పేరు చెప్పాడు, వీడికే వేయాలి" – వాడు పని చేయకపోయినా ఫర్వాలేదు.

సి ) నోటు ఓటు: "500 ఇచ్చాడు, క్వార్టర్ బిర్యానీ పెట్టాడు, వీడికే వేయాలి" – 5 ఏళ్లు నీ నోరు మూయించినా పర్వాలేదు.

డి ) భయం ఓటు: "వాళ్లకి వేయకపోతే మనల్ని బ్రతకనివ్వరు" – బానిసలా బ్రతికినా పర్వాలేదు.

ఈ ) ఉదాసీనత ఓటు: "ఎవడు గెలిస్తే నాకెందుకు, నేను ఓటే వేయను" – దేశం ఏమైపోయినా నాకనవసరం.

ఈ 5 రకాల ఓట్లు వేసి, "వ్యవస్థ మారట్లేదు" అంటే ఎలా? పునాది కుళ్ళితే మేడ ఎలా నిలబడుతుంది?

3. మారాల్సింది ఓటర్ – ఎలా? 3 సూత్రాలు

సూత్రం 1: అభ్యర్థిని కాదు, అజెండాను చూడు

అతను ఏ కులం, ఏ మతం అనేది కాదు. "నీ ఊరి స్కూల్‌కి బిల్డింగ్ కట్టిస్తావా? హాస్పిటల్‌లో డాక్టర్‌ని తెస్తావా? ఆర్ టి ఐ వేస్తే సమాధానం చెప్తావా?" అని అడుగు. పని చేసేవాడికే ఓటు. పెళ్లిలో డాన్స్ చేసేవాడికి కాదు.

**సూత్రం 2: 500కి అమ్ముడుపోకు, 5 లక్షల నష్టపోకు**

ఎలక్షన్ రోజు 500 తీసుకున్నావ్ అనుకో. వాడు గెలిచాక నీ ఊరి రోడ్డు కోసం రావాల్సిన 5 కోట్లు మింగేస్తాడు. నీ పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ 5 లక్షలు ఆపేస్తాడు. 500కి ఆశపడి 5 లక్షలు నష్టపోతున్నావ్. లెక్క వేసుకో.

**సూత్రం 3: ఓటు వేసిన తర్వాత పడుకోకు, ప్రశ్నించులి**

ఓటు వేయడం నీ హక్కు మాత్రమే కాదు, లిబాధ్యతకు మొదటి అడుగు.లి గెలిచిన నాయకుడు ఇంటికి వెళ్లి పడుకుంటే, నువ్వు,ఆర్ టి ఐ తో నిద్ర లేపాలి. "మా ఊరి నిధులు ఏమయ్యాయి?" అని పెన్నుతో అడగాలి. లిఓటు వేసి వదిలేస్తే, వాడు నిన్ను వదిలేస్తాడు.లి

**4. అంబేద్కర్ చెప్పిన "ప్రజాస్వామ్యం" అంటే ఇదే**

బాబాసాహెబ్ అన్నాడు: "రాజ్యాంగం ఎంత మంచిదైనా, నడిపేవాళ్లు చెడ్డవాళ్లయితే అది చెడ్డదే అవుతుంది. రాజ్యాంగం చెడ్డదైనా, నడిపేవాళ్లు మంచివాళ్లయితే అది మంచిదే అవుతుంది."

అంటే తాళం చెవి ఎవరి చేతిలో పెడుతున్నావ్? దొంగ చేతిలో పెట్టి, "నా ఇల్లు దోచేశారు" అంటే ఎలా? తాళం చెవి – అంటే నీ ఓటు – మంచోడి చేతిలో పెట్టు. వాడు దొరక్కపోతే, నువ్వే ఆ మంచోడివి అవ్వు. నువ్వే నిలబడు.

**ముగింపు: పెన్ను తోనే పనులు – ఓటుతోనే మార్పు**

సోదరులారా, ఈ దేశంలో ఇంకో స్వాతంత్ర్య ఉద్యమం రావాలి. అది బ్రిటిష్ వాడి మీద కాదు. మనలో ఉన్న బానిసత్వం మీద. కులం బానిసత్వం మీద. 500 నోట్ల బానిసత్వం మీద. భయం బానిసత్వం మీద.

**వ్యవస్థ మారాలంటే, ముందు ఓటర్ మారాలి.**



ఓటర్ ఎప్పుడు మారుతాడు? "నా ఓటు నా ఆయుధం" అని తెలుసుకున్నప్పుడు.

ఆ ఆయుధాన్ని ఎలా వాడాలి? పెన్నుతో. చదువుతో. ప్రశ్నించడంతో.

గుర్తుంచుకో: లి5 ఏళ్లకోసారి వేసే ఓటు, 5 తరాల భవిష్యత్తుని నిర్ణయిస్తుంది.

నీ బిడ్డ ఇంగ్లీష్ మీడియంలో చదవాలా, కూలీగా మారాలా అనేది నీ ఓటు మీద ఆధారపడి ఉంది.

కాబట్టి ఈసారి పోలింగ్ బూత్‌కి వెళ్లేటప్పుడు, ఒక్క క్షణం ఆగు. నీ జేబులో ఉన్న ఆ పెన్నుని టచ్ చేసుకో. నీ గుండె మీద చెయ్యి వేసుకో. అంబేద్కర్ ఫోటో గుర్తుతెచ్చుకో.

**అప్పుడు బటన్ నొక్కు.**

**అది నీ వేలు కాదు. ఈ దేశ భవిష్యత్తు.**

**ఓటర్ మారితే, వ్యవస్థ దానంతట అదే మారుతుంది.**

మార్పు నీతోనే మొదలవ్వాలి. ఇప్పుడే. ఓటుకు నోటు మారాలి, ఉచిత పథకాలు వద్దు, రోడ్డు, విద్య వైద్యం ముద్దు. రెవిన్యూ, పోలీస్, న్యాయ, మేధావులు పాత్రికేయులు వ్యవస్థ సక్రమంగా, జవాబుదారిగా విధులు నిర్వహించాలని రాంటెంకి క్రిష్ణ పేర్కొన్నారు.

## సానిటేషన్ ఇన్స్పెక్టర్ ను సస్పెండ్ చేయాలని

# జిల్లా కలెక్టర్ కు బీజేపీ నాయకులు ఫిర్యాదు







**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ కి అడిషనల్ కలెక్టర్ కి మున్సిపల్ కమిషనర్ కి పట్టణంలో నిన్న జరిగినటువంటి దేవస్థాన భూమిలో అక్రమ రేకుల షెడ్డు నిర్మాణ విషయంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ గురించి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ మాట్లాడుతూ...దివి 14-04-2026 రోజున దేవస్థాన ఈఓ మున్సిపల్ కి సింహద్వారం దగ్గర ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు చేపట్టిన వాటిని తొలగించాలని నోటీసు ఇచ్చిన కూడా అక్కడ నిర్మాణాలు చేసినారు ఈ విషయం మీద స్పందించాల్సిన మున్సిపల్ కమిషనర్ నాకు సంబంధం లేదని చెప్పి మాట్లాడడం జరిగింది కానీ సానిటేషన్ ఇన్స్పెక్టర్ నిన్న మీడియా సమావేశంలో ఆ షెడ్డు నేనే వేయించాను నాకు కలెక్టర్, ఎమ్మెల్యే చెప్పడం జరిగింది అందువల్ల నేను షెడ్డు వేయడం జరిగిందని మీడియా ముందు తెలియజేయడం జరిగింది అంటే కమిషనర్ కి తెల్వకుండా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ తెల్వకుండా, మున్సిపల్ తీర్మానం లేకుండా, కౌన్సిలర్ కి తెల్వకుండా ఒక సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఏవిధంగా అక్కడ షడ్ నిర్మాణం చేశారు మున్సిపల్ కి , దేవస్థానం అధికారులకు కనీస సమాచారం లేవు. అక్కడ ఎవరు నిర్మాణం చేసిర్రు అనేది సీసీ కెమెరాలలో స్పష్టంగా ఉంది మరి మున్సిపల్ నుండి నిర్మాణం చేసినప్పుడు దానిని తొలగిస్తున్నప్పుడు కమిషనర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది ఎక్కడికి వెళ్లారు ...? చైర్మన్ భర్త వారి కుటుంబ సభ్యులు నిర్మాణం చేశారు తిరిగి మరియు వారి ట్రాక్టర్ లోనే రేకులను తీసుకెళ్లడం జరిగింది ఇంత జరుగుతున్న కూడా చైర్మన్ భర్త భరత్ గౌడ్ కి వత్తాసు పలుకుతూ శానిటేషన్ ఇన్స్పెక్టర్ కూడా ఈ యొక్క కబ్జాలో భాగం ఉందని అర్థమవుతుంది అందుకే అతని మీద ఫిర్యాదు చేయడం జరిగింది కావున సంబంధిత అధికారులు తక్షణం సస్పెండ్ చేయాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్, కార్యదర్శులు ప్రభాకర్, కర్ణ, సురేష్ సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీను, బోడ సురేష్, భాస్కర్ రెడ్డి, బుచ్చి బాబు, అజయ్, శ్యామ్, విజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 16 ఏళ్ల బాలుడు అత్యాచారం.. బిడ్డకు జన్మనిచ్చిన 9వ తరగతి బాలిక



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, సెంట్రల్ డెస్క్:**
పంజాబ్‌లోని జలంధర్‌లో 15 ఏళ్ల బాలిక పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. అమృత్‌సర్‌కు చెందిన ఈ బాలికపై సుమారు ఏడు నెలల క్రితం ఒక బాలుడు అత్యాచారానికి పాల్పడినట్లు సమాచారం. గతేడాది కాలంగా జలంధర్‌లోని తన అత్తగారి ఇంట్లో నివసిస్తున్న ఈ తొమ్మిదో తరగతి విద్యార్థిని, ఇటీవల కడుపునొప్పితో బాధపడుతుండటంతో అత్త ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే బాలిక గర్భవతి అని తేలడంతో కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు.నూర్మహల్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లినప్పుడు మొదట సాధారణ మందులు ఇచ్చినప్పటికీ, ఏప్రిల్ 19న నొప్పి తీవ్రం కావడంతో ఫిల్లూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాలిక ప్రసవించి ఒక బిడ్డకు జన్మనిచ్చింది. జరిగిన విషయంపై అత్త నిలదీయగా, అమృత్‌సర్‌లో తమ నివాసం వద్ద ఉండే ఒక 16 ఏళ్ల బాలుడు తనపై అత్యాచారం చేశాడని బాలిక వెల్లడించింది.ఈ ఘటనపై జలంధర్ రూరల్ పోలీసులు స్పందిస్తూ 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేశారు. నేరం జరిగిన ప్రాంతం అమృత్‌సర్ పరిధిలోకి రావడంతో కేసును అక్కడికి బదిలీ చేయనున్నట్లు ఫిల్లూర్ డీఎస్పీ భరత్ మసీహ్ తెలిపారు. నిందితుడైన బాలుడిపై పోక్సో చట్టంతో పాటు భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం కలిసికట్టుగా పోరాడుదాం : చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి సంయుక్త ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ తంగాళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, "మాదక ద్రవ్యాలు నేటి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. 'మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి, జీవితానికి అనుకూలంగా ఉండండి అనేది ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలి. డ్రగ్స్ వినియోగం చట్టరీత్యా నేరం. భువనగిరిని డ్రగ్స్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ అన్ని విధాలా కృషి చేస్తుంది. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, యువత అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. "మాదక ద్రవ్య నిర్మూలన మనందరి బాధ్యత" అనే ప్లకార్డులతో ఇన్నర్ వీల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.




హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

# భూమి అంతం ఎప్పుడు..? అంచనా వేసిన సూపర్ కంప్యూటర్..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25 :** భూమి అంతం ఎప్పుడు? ఈ ప్రశ్న మానవాళిని దశాబ్దాలుగా వెంటాడుతోంది. 2012లో మాయన్ క్యాలెండర్ ముగిసిన నేపథ్యంలో ప్రపంచం అంతం ప్రచారం జరిగింది. అలాగే, 2032లో గ్రహశకలం భూమిని ఢీకొంటుందనే ఊహాగానాలకు సంబంధించి వార్తలు ప్రజల్లో భయంతో పాటు ఆసక్తిని రేకెత్తించాయి. అలాగే, అనేక భవిష్యత్ అంచనాలు వెలుగు చూశాయి. బల్గేరియన్‌కు చెందిన బాబా వంగా, ఫ్రెంచ్ ప్రవక్త నోస్ట్రడామస్ వంటి వారు కూడా భూమి అంతంపై తమ అంచనాలు వెల్లడించారు. అయితే ఈ అంచనాల్లో ఎంతవరకు నిజం ఉందన్నదానిపై ఎప్పటికప్పుడు చర్చ జరుగుతూనే ఉంది. తాజాగా శాస్త్రవేత్తలు నిర్వహించిన ఒక శాస్త్రీయ అధ్యయనం భూమి అంతానికి సంబంధించిన స్పష్టమైన కాలక్రమాన్ని సూచిస్తోంది. గతంలో అనేక ఊహాగానాలు, ప్రవచనాలు వినిపించినప్పటికీ, తాజా శాస్త్రీయ అధ్యయనాలు మాత్రం భూమి భవిష్యత్తుపై మరింత స్పష్టతనిస్తున్నాయి.



**యుద్ధాలో.. గ్రహశకలాలు ఢీకొట్టడం వల్లో కాదు..**

సూపర్ కంప్యూటర్ మోడలింగ్ ఆధారంగా శాస్త్రవేత్తలు నిర్వహించిన ఈ పరిశోధన ప్రకారం.. భూమి యుద్ధాలు లేదంటే గ్రహశకల ఢీకొనడం వల్ల కాదని, సూర్యుడి సహజ పరిణామం కారణంగా దీర్ఘకాలంలో జీవానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తేలింది. ఈ అధ్యయనాన్ని శాస్త్రవేత్తలు కజుమి ఒజాకి, క్రిస్టోఫర్ రైన్‌హార్డ్ నిర్వహించారు. వారి విశ్లేషణ ప్రకారం భూమిపై జీవం శాశ్వతం కాదు. జీవానికి అత్యంత కీలకమైన ఆక్సిజన్ భవిష్యత్తులో క్రమంగా తగ్గిపోతుందని వారు పేర్కొన్నారు. కాలక్రమేణా సూర్యుడి ఉష్ణోగ్రత, ప్రకాశం పెరుగుతూ భూమి వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దీని ఫలితంగా సహజ సమతుల్యం దెబ్బతిని, ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయి. సముద్ర జలాలు ఆవిరైపోవడం ప్రారంభమై, ఆక్సిజన్ ఉత్పత్తి చేసే సూక్ష్మజీవులు క్రమంగా నశించే పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో శాస్త్రవేత్తలు భూమిపై జీవం మరో 2 బిలియన్ సంవత్సరాల వరకు కొనసాగుతుందని అంచనా వేశారు. అయితే, తాజా అధ్యయనం ఈ కాలాన్ని సుమారు ఒక బిలియన్ సంవత్సరాలకు పరిమితం చేసింది. ఆ సమయానికి భూమి వాతావరణంలో ఆక్సిజన్ స్థాయిలు ఒక శాతం కంటే తక్కువకు పడిపోవచ్చని, ఫలితంగా మనుషులు, జంతువులు, మొక్కలు జీవించడం అసాధ్యమవుతుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.

**సూపర్ కంప్యూటర్ అంచనాలు..**

సూపర్ కంప్యూటర్ మోడల్ ప్రకారం భవిష్యత్తులో సూర్యకాంతి, వేడి తీవ్రంగా పెరుగుతాయి. దాని ప్రభావంతో భూమి వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల సముద్ర జలాలు ఆవిరైపోవడం ప్రారంభమవుతుంది. ఆక్సిజన్ ఉత్పత్తి చేసే సూక్ష్మజీవులు క్రమంగా నశిస్తాయి. ఫలితంగా గాలిలో ఆక్సిజన్ స్థాయి వేగంగా పడిపోతుంది. ఈ పరిస్థితి కొనసాగితే శ్వాస తీసుకోవడం అసాధ్యమవుతుంది. తద్వారా భూమిపై ఉన్న జీవజాతులలో చాలా భాగం అంతరించిపోతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ పరిశోధన ప్రకారం సుమారు ఒక బిలియన్ సంవత్సరాల తర్వాత భూమిపై ఆక్సిజన్ స్థాయి ఒకశాతం కంటే తక్కువకు పడిపోతుంది. ఇది 'గ్రేట్ ఆక్సిడేషన్ ఈవెంట్'కు ముందు ఉన్న పరిస్థితులను తలపిస్తుంది. ఆ కాలంలో కూడా భూమిపై ఆక్సిజన్ స్థాయులు చాలా తక్కువగా ఉండేవి. భవిష్యత్తులో కూడా అలాంటి పరిస్థితులు ఏర్పడితే కొన్ని సూక్ష్మజీవులు మాత్రమే జీవించగలవు. మనుషులు, జంతువులు, మొక్కలు ఈ మార్పులను తట్టుకోలేవని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. దీన్ని భూమి సహజ జీవచక్రం ముగింపుగా పరిగణిస్తున్నారు.

**మనుషులకు ఉన్న మార్గం ఏంటీ?**

ఈ అంచనాలు భయానకంగా అనిపించినప్పటికీ, ఇది తక్షణ ప్రమాదం కాదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, ఇది తక్షణ ప్రమాదం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిణామం సుమారు ఒక బిలియన్ సంవత్సరాల తర్వాతే సంభవించే అవకాశం ఉంది. కాబట్టి ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదు. భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధనలు, ఇతర గ్రహాలపై నివాస అవకాశాల అన్వేషణ, ఆక్సిజన్ కొరతను ఎదుర్కొనే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ప్రస్తుతం మాత్రం వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ వంటి తక్షణ సమస్యలపై దృష్టి సారించడం అత్యవసరమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదిపై కేంద్రం కుట్ర, మహిళా బిల్లు ఎన్నికల గారడీ

**కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు విమర్శ**






**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 25, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** చౌటుప్పల్ టౌన్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) పేరుతో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కాలని చూస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చౌటుప్పల్‌లో సిపిఎం మండల, పట్టణ కమిటి ఆధ్వర్యంలో శనివారం రోజున స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో నిర్వహించిన సెమినార్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ?"జనాభా నియంత్రణ పాటించి, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు డీలిమిటేషన్ ఒక శాపంగా మారబోతోందనీ, జనాభాను విచ్చల విడిగా పెంచిన ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెంచి, నిబంధనలు పాటించిన దక్షణాది రాష్ట్రాల సీట్లు తగ్గించడం అంటే.. అభివృద్ధిని అగౌరవపరచడమే అన్నారు. ఇది ముమ్మాటికీ దక్షిణాది రాష్ట్రాల రాజకీయ అస్తిత్వంపై కేంద్రం చేస్తున్న దాడి," అని మల్లేశం విమర్శించారు.?మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం చిత్తశుద్ధిని ఆయన ప్రశ్నించారు. "మహిళా బిల్లును -2023 సంవత్సరంలో పార్లమెంట్ ఆమోదించిన నుండి అమలు చేయకుండా చేతులు దులుపుకునీ, జనాభా గణన, డీలిమిటేషన్ వంటి అంశాలకు ముడి పెట్టి మహిళలను మోసం చేస్తున్నది బిజెపి అని విమర్శించారు. మహిళా శక్తిని కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్న బీజేపీ, తక్షణమే ఈ కోటాను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ డ్రామాలు ఆడుతోంది," అని మండిపడ్డారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, అధికారాలన్నీ కేంద్రం వద్దే ఉంచుకోవాలనే 'ఏకఛత్రాధిపత్య' ధోరణిని సీపీఎం సహించబోదని హెచ్చరించారు. డీలిమిటేషన్ వల్ల పార్లమెంటులో దక్షిణాది గళం బలహీనపడితే, భవిష్యత్తులో నిధుల కేటాయింపులో కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ?కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి సీపీఎం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి ?సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, రాయగిరి కిష్టయ్య, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం సీనియర్ నాయకులు ఆదిమూలం నందీశ్వర్, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తూర్పునూరు మల్లేశం, బోయ యాదయ్య, మహేష్, నాయకులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులు పుచ్చకాయ తినడం మంచిదేనా?




ఇంటర్నెట్ డెస్క్: వేసవిలో చాలా మంది పుచ్చకాయ తినడానికి ఇష్టపడతారు. ఇది శరీరానికి అవసరమైన నీటిని అందించి డీహైడ్రేషన్ నుంచి రక్షిస్తుంది. పుచ్చకాయలో దాదాపు 90% వరకు నీరు ఉంటుంది కాబట్టి శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. అయితే, కిడ్నీ సమస్యలు ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా? పుచ్చకాయ కిడ్నీలను క్లీన్ చేస్తుందా? అనే విషయంపై చాలామందికి సందేహాలు ఉన్నాయి. దీనిపై నిపుణుల అభిప్రాయాలు ఏమిటో తెలుసుకుందాం..వైద్య నిపుణుల ప్రకారం, పుచ్చకాయ కిడ్నీలను క్లీన్ చేస్తుందనే మాట పూర్తిగా నిజం కాదు. మన శరీరంలోని వ్యర్థాలను తొలగించే పని ప్రధానంగా మూత్రపిండాలే చేస్తాయి. పుచ్చకాయ మాత్రం శరీరానికి తేమను అందించి హైడ్రేషన్‌ను మెరుగుపరుస్తుంది.

**మితంగా తీసుకోవాలి**

ఈ పండులో విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. అయితే, దీన్ని మితంగా తీసుకోవడం మంచిది. అధికంగా తింటే చక్కెర స్థాయిలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే పుచ్చకాయ తినడం మంచిది. కొన్ని పరిస్థితుల్లో పొటాషియం పరిమితి ఉండే కారణంగా జాగ్రత్త అవసరం.పుచ్చకాయ ఆరోగ్యకరమైన పండు అయినప్పటికీ, ఇది మూత్రపిండాలను శు భ్రపరుస్తుందనే మాట శాస్త్రీయంగా సరైనది కాదు. అయితే శరీరానికి అవసరమైన నీటిని అందించి హైడ్రేషన్‌ను మెరుగుపరచడంలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## 14 రోజులపాటు రోజూ ఒక కోడిగుడ్డును తింటే శరీరంలో కనిపించే మార్పులు ఇవే..!

గుడ్లు రోజువారీ ఆహారంలో అత్యంత సాధారణంగా ఉపయోగించే పదార్థాల్లో ఒకటి. వీటిని తేలికగా వండుకోవచ్చు, ఎన్నో వంటకాలతో కలిపి తినవచ్చు, ముఖ్యంగా ప్రోటీన్ కోసం చాలా మంది గుడ్లపై ఆధారపడుతుంటారు. కొందరికి ఇవి ప్రతి రోజు బ్రేక్‌ఫాస్ట్‌లో తప్పనిసరి కాగా, మరికొందరికి కొలెస్ట్రాల్ గురించి సందేహాలు ఉంటాయి. అయితే గుడ్లు కేవలం సులభమైన ఆహారమే కాదు, ఇవి శరీరానికి అవసరమైన అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మెదడు పనితీరు, శక్తి స్థాయిలు, చర్మం, జుట్టు, కంటి ఆరోగ్యం వంటి అంశాల్లో కూడా గుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇక 14 రోజుల పాటు గుడ్లను ప్రతిరోజూ తింటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

14 రోజులపాటు రోజూ ఒక కోడిగుడ్డును తింటే శరీరంలో కనిపించే మార్పులు ఇవే..!గుడ్లు రోజువారీ ఆహారంలో అత్యంత సాధారణంగా ఉపయోగించే పదార్థాల్లో ఒకటి. వీటిని తేలికగా వండుకోవచ్చు, ఎన్నో వంటకాలతో కలిపి తినవచ్చు, ముఖ్యంగా ప్రోటీన్ కోసం చాలా మంది గుడ్లపై ఆధారపడుతుంటారు. కొందరికి ఇవి ప్రతి రోజు బ్రేక్‌ఫాస్ట్‌లో తప్పనిసరి కాగా, మరికొందరికి కొలెస్ట్రాల్ గురించి సందేహాలు ఉంటాయి. అయితే గుడ్లు కేవలం సులభమైన ఆహారమే కాదు, ఇవి శరీరానికి అవసరమైన అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మెదడు పనితీరు, శక్తి స్థాయిలు, చర్మం, జుట్టు, కంటి ఆరోగ్యం వంటి అంశాల్లో కూడా గుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇక 14 రోజుల పాటు గుడ్లను ప్రతిరోజూ తింటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

మెదడు పనితీరుకు, కళ్ల ఆరోగ్యానికి..

మొదటగా మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుడ్లలో కోలిన్ అనే పోషకం అధికంగా ఉంటుంది. ఇది మెదడులో అసెటైల్కోలిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్ తయారీలో సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహకరిస్తుంది. రెండవది, కొలెస్ట్రాల్ సమతుల్యం మెరుగుపడే అవకాశం ఉంటుంది. గుడ్లు కొలెస్ట్రాల్ పెంచుతాయని భావన ఉన్నప్పటికీ, చాలా మందిలో ఇవి హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) స్థాయిలని పెంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె ఆరోగ్యానికి ఉపయోగకరం. మూడవది, కంటి ఆరోగ్యానికి గుడ్లు మేలు చేస్తాయి. గుడ్ల పచ్చసొనలో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి హానికరమైన బ్లూ లైట్ నుంచి కళ్లను రక్షించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలికంగా కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

జుట్టు, చర్మం సంరక్షణకు..

నాలుగవది, జుట్టు, చర్మం, గోర్లు ఆరోగ్యంగా ఉండటానికి గుడ్లు సహాయపడతాయి. గుడ్లలో సల్ఫర్ కలిగిన అమినో ఆమ్లాలు ఉంటాయి. ఇవి కెరాటిన్ అనే ప్రోటీన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. దీంతో జుట్టు బలంగా, చర్మం ఆరోగ్యంగా, గోర్లు దృఢంగా మారుతాయి. ఇలా 14 రోజుల పాటు గుడ్లు తీసుకోవడం వల్ల శరీరంలో అనేక మంచి మార్పులు జరుగుతాయి. ఇక గుడ్లు తినని వారు కూడా ప్రత్యామ్నాయంగా కొన్ని ఆహారాలను తీసుకోవచ్చు. వెజిటేరియన్ల కోసం సోయా ఆధారిత ఆహారాలు మంచి ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు. టోఫు, టెంపె, ఎడమామే వంటి పదార్థాలు గుడ్లకు దగ్గరైన ప్రోటీన్ వనరులుగా పనిచేస్తాయి. సమతుల ఆహారంలో భాగంగా గుడ్లను తీసుకుంటే అవి శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. మెదడు పనితీరు, గుండె ఆరోగ్యం, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో గుడ్లు ఉపయోగకరంగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.